ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16+4
శనివారం 29 డిసెంబరు 2018

## విద్యా వ్యవస్థలో మార్పుతోనే
# నాణ్యమైన విద్య

- ఏపీపీఎస్సీ చైర్మన్ ఉదయభాస్కర్
- ఘనంగా జేఎన్టీయూకే దశాబ్ది ఉత్సవాలు



జేఎన్టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో శుక్రవారం దశాబ్ది ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉదయభాస్కర్, పక్కన వీసీ

## మాతృభాషపై నిర్లక్ష్యం తగదు: ఉదయభాస్కర్

జేఎన్టీయూకే, డిసెంబర్ 28: ప్రస్తుత పరిస్థితులలో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నారని, అందువల్లే పోటీ పరీక్షలైన గ్రూప్ 1లో తెలుగును తప్పనిసరి చేశామని ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ పి.ఉదయభాస్కర్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో శుక్రవారం జేఎన్టీయూకే దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో ఉప కులపతి ప్రొఫెసర్ ఎం.రామలింగరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో నాణ్యతను పెంచేందుకు నైపుణ్యాల శిక్షణపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో జేఎన్టీయూకే మాజీ ఉపకులపతులు డాక్టర్ అల్లం అప్పారావు, డాక్టర్ వీఎస్ఎస్ కుమార్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రాజెక్టులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

జేఎన్టీయూకే, డిసెంబరు28: రెండురోజుల పాటు జరిగిన టెక్నోఫెయిర్ శుక్రవారం ముగిసింది. ఈ ఫెస్ట్‌లో ప్రతిభ కనబరచి అందరిని ఆకట్టుకున్న ప్రాజెక్టులకు, ఆలోచనలకు న్యాయనిర్ణేతలు నగదు బహుమతులు ప్రకటించారు. వాటిలో ఇన్నోవేటివ్ ఐడియా, ఇన్నోవేటివ్ ప్రోటోటైప్ విభాగాల్లో విజేతలను ఎంపిక చేశారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విజేతలకు వరుసగా 10వేలు, 7వేలు, 5వేలు నగదు బహుమతితో పాటు మెమెంటో, ప్రతిభా పత్రాలు అందజేశారు. ఇన్నోవేటివ్ ఐడియా విభాగంలో సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాల (విశాఖ) విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు సెగ్‌వేకు ప్రథమ బహుమతి దక్కింది. పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఒంగోలు) విద్యార్థులు తయారుచేసిన ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టం యూజింగ్ ఐఓటీకి ద్వితీయ బహుమతి లభించింది. బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు రూపొందించిన మెరైన్ బేస్డ్ బయో ఎడిబుల్ సాచెట్స్‌కు తృతీయ బహుమతి దక్కింది. అదేవిధంగా ఇన్నోవేటివ్ ప్రోటోటైప్ విభాగంలో మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన గ్రీన్‌బైక్ ప్రాజెక్టు మొదటి బహుమతి గెలుచుకుంది. తాడేపల్లిగూడెం శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన స్టెప్ క్లైంబింగ్ రోబోట్ ప్రాజెక్టు రెండో బహుమతి, అమలాపురం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఆల్కహాల్ సెన్సింగ్ ఎలర్ట్ ఇంజిన్ లాకింగ్ సిస్టం ప్రాజెక్టుకు మూడో బహుమతి లభించింది.